# లక్ష్యం

ముద్దంశెట్టి హనుమంతరావు

మేలిమి బంగారు మేనిఛాయతో, పచ్చగా, నాజూగ్గా, మెరుపు తీగలా వుంది శిరీష. అప్పుడే కాలేజీ నుంచి వచ్చి తన గదిలోకి వెళ్తోంది.

"శిరీషా..." కేకవేసింది, తల్లి నీరజ.

"వస్తున్నానమ్మా..." నిల్చున్న చోట నుంచే సమాధానమిచ్చి, తల్లి కూర్చున్న హాల్లోకి వెళ్ళింది.

"ఏమిటమ్మా?" తల్లి పక్కనే సోఫాలో కూచుంటూ అంది శిరీష.

"నీతో ఓ విషయం మాట్లాడాలమ్మా..." అంది నీరజ.

"నాతోనా?" ఆశ్చర్యంగా ప్రశ్నించింది శిరీష.

"ఔనమ్మా! ఎందుకట్లా ఆశ్చర్యపోతావు?"

"ఆశ్చర్యం కాదమ్మా. నాతో పనేమిటా అని..."

"పని ఉంది గనకనే పిల్చాను" సన్నగా నవ్వుతూ అంది నీరజ.


"ఏమిటో చెప్పమ్మా..."

"ప్రకాశం మావయ్య నీకు తెలుసు కదా?"

"తెలీకేం! ఆయన మీ పెద నాన్న గారబ్బాయని, ముంబాయిలో మంచి వుద్యోగం చేస్తున్నాడనీ, బాగా డబ్బు సంపాదించాడని, ఆ మధ్య ఏదో మాటల సందర్భంగా నువ్వే చెప్పావు కదా! బాగా గుర్తుందమ్మా! ఏమయ్యిందతనికి?" ఆసక్తిగా అడిగింది శిరీష.

సన్నగా మందహాసం చేసింది నీరజ.

"అబ్బే! అతనికేమీ అవ్వలేదమ్మా. నిన్ననే ఆ మామయ్య దగ్గర్నుంచి ఉత్తరం వచ్చిందమ్మా."



మామయ్య దగ్గర్నుంచి ఉత్తరం వచ్చిందమ్మా."

"ఓ! అలాగా! ఏం రాశారేమిటి?"

"వాళ్ళబ్బాయిని నువ్వు చూళ్ళేదు కదూ?"

"లేదమ్మా! చూళ్ళేదు. ఎలా చూడగల్ను చెప్పు. వాళ్ళా మనింటికి ఎప్పుడూ రాలేదు. మనమూ వాళ్ళింటికి ఏనాడూ వెళ్ళలేదు. అటువంటప్పుడు, వాళ్ళబ్బాయిని చూసే అవకాశమేదీ?" అంది శిరీష.

"అది నిజమేనమ్మా! మనం ముంబాయి వెళ్దామనుకుంటూనే, ఎప్పుడూ ఏదో ఒక ఆటంకం వచ్చి వీలు పళ్ళేదు. వాళ్ళబ్బాయి పేరు, అశోక్‌రావు. ముంబాయిలో, అత్యాధునిక ప్రదేశంలో వుండి కూడా సంప్రదాయాన్ని విస్మరించకుండా పేరు చివర్న 'రావు' వచ్చేలా వాడి పేరు వుంచాడు మా అన్నయ్య. వాడిప్పుడు కంప్యూటర్ ఇంజనీరుగా ముంబాయిలోనే పని చేస్తున్నాడట. త్వరలోనే స్టేట్స్ వెళ్తాట్ట. అయితే, స్టేట్స్ వెళ్ళే ముందు వాడికి వివాహం చెయ్యాలన్న తలంపు వుందట వాళ్ళకి నిన్ను కోడలుగా చేసుకోవాలని మా అన్నయ్య, వదిన ఆసక్తిగా వున్నారట. ఆ విషయమే మా అన్నయ్య వుత్తరంలో రాశాడమ్మా! నువ్వేమంటావు?" అంది నీరజ.

శిరీష షాక్ తింది. మొన్ననే ఇంటరు పాసై బి.కామ్‌లో చేరింది తను. అప్పుడే తనకి వివాహమా?...అనుకుంది మనసులో.

"ఏమిటమ్మా నువ్వంటున్నది? అప్పుడే నాకు వివాహమా? కనీసం డిగ్రీ అయినా చదవకుండా, సంసారంలో ఇరుక్కోవడమా? అసలు, నీకీ ఆలోచన ఎలా వచ్చిందమ్మా?" తల్లిని ఎదురు ప్రశ్న వేసింది శిరీష.

నీరజ, కూతురు మొహంలోకి సూటిగా చూసింది.




*"తాతయ్యా! ఉగాది పచ్చడిని చేదూ-తీపి కలగలిపి చేస్తారెందుకు?" అడిగాడు చింటూ తాతని.*

*"మరే! చేదంటే ముసలితనం, తీపంటే బాల్యం అన్న మాట, జీవితంలో ఈ రెండూ మనలాగే ఉంటాయని" చెప్పాడా తాతగారు.* - కె. ఎన్నార్ నమ్మి

"ఎలా రావడమేమిటే? చాలా మంచి సంబంధం! నేనెప్పుడో చిన్నప్పుడు చూశాను. అప్పుడు చాలా ముద్దుగా వుండేవాడమ్మా! పైగా కంప్యూటర్ ఇంజనీరు. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా కంప్యూటర్ రంగానికి ఎంత విలువుందో, నీకు తెలీంది కాదమ్మా! త్వరలో స్టేట్స్ వెళ్తాడట కూడాను. అప్పుడు డబ్బే! డబ్బు! ఇటువంటి మంచి సంబంధం మళ్ళీ మనకి ఎక్కడ దొరుకుతుంది చెప్పు! ఇది నీ అదృష్టమే అనుకో" అంది.

తల్లి అభిమతాన్ని, అవగతం చేసుకుంది శిరీష. ఆమెకి కేవలం డబ్బే ప్రధానమని అర్థమయ్యింది శిరీషకి. "అదృష్టం మాట దేవుడెరుగమ్మా! నువ్వు కేవలం డబ్బే ప్రధానంగా చూస్తున్నావు గాని, నా వయస్సు గురించి గాని, నా చదువు గురించి గాని, అసలు నువ్వు ఆలోచించడమే లేదు. నా అభిప్రాయాలకు గాని, భవిష్యత్తు గురించిన నా ఆలోచనలకు గాని, ఏ మాత్రమూ విలువివ్వడం లేదు. మనిషికి డబ్బే ముఖ్యం కాదమ్మా! డబ్బుతో తులతూగాలని గాని, స్టేట్స్ వెళ్ళాలన్న వ్యామోహం గాని, నాకు లేవని నువ్వు తెలుసుకోవడం మంచిది. నిజం చెప్పాలంటే మనదేశం, విడిచి కేవలం డబ్బుకోసం ఎక్కడికో ప్రవాసం వెళ్ళడం, నా మనస్తత్వానికే విరుద్ధం. ఇది, నా వ్యక్తిగత అభిప్రాయం. నాకూ కొన్ని ఆలోచనలు వుంటాయి. ఆదర్శాలుంటాయి. నా భవిష్యత్తుని నేనే నిర్ణయించుకోవాలన్న వ్యక్తిత్వం వుంటుంది. ఇవన్నీ నువ్వెందుకు ఆలోచించవు?" కాస్తంత ఆవేశంగా అంది శిరీష.

నీరజ నిర్ఘాంత పోయింది. కూతురు, ఇంత తెలివి తక్కువగా ఎందుకాలోచిస్తున్నదో, ఆమెకి అర్థం కాలేదు. కూతురుకేసి సూటిగా చూసింది. "ఏమిటే నీ ఆదర్శాలు? ఎందుకు కొరగాని ఆదర్శాలు పట్టుకొని ఎందుకు వేలాడుతావు? ఈ రోజుల్లో మనిషికి డబ్బే ప్రధానమైనది. డబ్బుంటే, అన్నీ వున్నట్టే! డబ్బున్న వాళ్ళనే సంఘం గౌరవిస్తుంది. అర్థమయ్యిందా?" కోపంగానే అంది నీరజ.

సరిగ్గా అదే సమయంలో శిరీష తండ్రి ప్రభాకరరావు అక్కడికి వచ్చాడు.

"ఏమిటీ తల్లీ, కూతురు ఏదో ముఖ్య విషయాన్ని సీరియస్‌గా చర్చించుకుంటున్నట్టుంది?" అన్నాడు, వారికి అభిముఖంగా ఆశీనుడవుతూ.

తండ్రి రాకతో శిరీషకి కొండంత బలం వచ్చింది. ఆమె మొహం వికసించింది. "అమ్మా! అలా కోపగించుకోకే! వివాహం చేసుకోవడం, నాకిప్పుడు సుతరామూ ఇష్టం లేదే! నా వయస్సు ఎంతని? బాగా చదువుకుని, ఏదైనా మంచి వుద్యోగంలో చేరాలని వుంది. ఈ నా అభిప్రాయాన్ని నాన్నగారితో చెప్పాను కూడాను" అంది శిరీష.

చప్పున ప్రభాకరరావు అందుకున్నాడు. "ఔను నీరజా! నాతో ఓసారి తన లక్ష్యం ఏమిటో చెప్పింది. పోనీ దాని అభీష్టం మేరకే వదిలేద్దాం. చదువుకోనీ! మంచి వుద్యోగం దొరికితే చెయ్యనీ! ఇప్పుడు



[illegible] కూడా [illegible] చేస్తున్నారు. [illegible] ఎందుకు [illegible] చెయ్యడం?" అన్నాడు ప్రభాకరరావు.

నీరజ భర్తకేసి తీక్షణంగా చూసింది. "మీరు ఏటండీ! దాన్ని వెనకేసుకొస్తారేంటి? చదువుకుని వుద్యోగం చెయ్యకపోతే ఏం సాధిస్తుందని? అసలు, ఉద్యోగం చెయ్యాల్సిన ఖర్మ ఏం పట్టింది దానికి? మా అన్నయ్య కొడుకు ఏ స్థాయిలో వున్నాడో, మీకూ తెలీంది కాదు. పైగా త్వరలో స్టేట్స్‌కి వెళ్ళాడే అనుకోండి...ఇహ డబ్బే, డబ్బు!" వుత్సాహంగా అంది, నీరజ.

శిరీష మొహం వాడిపోయింది. విసుగు, కోపం మిళితమై ఆమెలో ప్రభవించినాయి.

"అబ్బ! ఏమిటమ్మా! ఎప్పుడూ డబ్బు ధ్యాసేనా? జీవితంలో మరొకటి లేదా?" అంది చిరుకోపంతో శిరీష.

"లేకేమే? స్టేట్స్‌కి వెడతావు. అటువంటి అవకాశం ఎంతమందికి వస్తుందంటావు? కోరుకుంటే వచ్చే అవకాశమా అది? కాదే! అదృష్టం వుంటేనే వస్తుంది అటువంటి ఛాన్సు...!" కూతురికి నచ్చజెప్పడానికి ప్రయత్నించింది.

శిరీష ఈసారి తండ్రికేసి చూసింది. "మీరేం మాట్లాడరేం నాన్నా? మీతో ఇంతకు ముందే చెప్పాను నాకు బాగా చదువుకుని వుద్యోగం చెయ్యాలని వుందని, ఇప్పుడు నాకీ పెళ్ళి వద్దునాన్నా వద్దు వద్దని మొత్తుకుంటుంటే, అమ్మ వినిపించుకోదే! మీరైనా చెప్పండి నాన్నా..."అంది శిరీష.

ప్రభాకరరావు, కూతురి అభిప్రాయాన్ని అవగతం చేసుకున్నాడు. ఆమె నిస్సహాయతని గ్రహించాడు. "నీరజా అమ్మాయికి ఇష్టం లేని వివాహం గురించి మనం ఎందుకు వత్తిడి చెయ్యడం చెప్పు? చదువుకుంటానంటోంది. చదువుకోనీ! మనకి ఒక్కగాని ఒక్క కూతురు దాని అభీష్టానికి వ్యతిరేకంగా వెళ్ళి ఏం సాధిస్తాం?" అన్నాడు.

నీరజ మొహం ఎర్రబారింది. భర్తవేపు అసహనంగా తీక్షణంగా చూసింది.

"ఒక్కగాని ఒక్క కూతురు గాబట్టే, దాన్ని ఒక గొప్పింటి కోడలుగా చేద్దామని నేను ఆరాటపడుతున్నానండీ! నన్ను అదీ అర్థం చేసుకోదు. మీరూ గ్రహించరు. అసలు, నాతో మీరు ఎప్పుడు, ఏ విషయంలో ఏకీభవించారు గనుక! మీ మనస్తత్వమే వచ్చింది మీ కూతురిక్కూడాను" కోపంగానే అంది నీరజ.

ప్రభాకరరావు, భార్య కోపాన్ని అంతగా పట్టించుకోలేదు. తేలిగ్గా చెప్పాడు.

"అర్థం లేకుండా మాట్లాడకు నీరజా! నువ్వు ఏ పాట పాడినా పాత పాటే అది నాకేం కొత్త కాదులే! పదేగాని, ఈ రోజే మీ అన్నయ్యకి ఒక వుత్తరం రాసి పడేయ్. శిరీష చదువు సాగించాలనుకుంటోందని. వివాహానికి అంగీకరించడం లేదని!" అంటూ ఇంక అక్కడ వుండకుండా బయటకి నిష్క్రమించాడు.

" ఆపాటి సలహా మీరు ఇవ్వనవసరం లేదులెండి! నాకూ తెలుసు..." వెటకారంగా అనుకుని తనూ లోపలికి వెళ్ళిపోయింది నీరజ వుడుకుమోత్తనంతో.

శిరీష, ముసిముసిగా నవ్వుకుంది. ఆమె మనసు తేలిక పడింది.

✧ ✧ ✧

నీరజ, ముంబాయిలో వున్న వాళ్ళన్నయ్యకు శిరీష విషయాన్ని ప్రస్తావిస్తూ వుత్తరం రాసి పడేసినా, లోపల ఎంతో మధన పడింది. వేలు విడిచిన అన్నయ్యే అయినా ప్రకాశం, తనని స్వంత చెల్లెలుగానే అభిమానిస్తాడు. అందుకే వాళ్ళతో బంధుత్వాన్ని మరింత బలపర్చుకోవాలనుకునే శిరీషని వాళ్ళింటి కోడల్ని చేయదల్చుకుంది తను. కాని, తన ప్రయత్నం ప్రారంభంలోనే బెడిసి


"ప్రియదత్త"కు "ఆటవిడుపు"కు, మా ఖాతాదారులకు, శ్రేయోభిలాషులకు ఉగాది శుభాకాంక్షలు



## ఆర్.సి.ఆర్.ఎస్ సింగ్స్ రెస్టారెంట్

**హోటల్ రామకృష్ణ ఎదురు, కావలి**

**స్వచ్ఛమైన నేతి మిఠాయిలు, స్పెషల్ ఐస్‌క్రీమ్స్, కూల్ డ్రింక్స్, సావరీస్, కాఫీ మరియు టీ**

**వివాహాది శుభ కార్యములకు ఆర్డరుపై సకాలంలో సప్లై చేయగలము.**

Phone : 42309 (S)

42433 (R)



## అండర్ స్టాండింగ్



కరిష్మా, కరీనా ఇద్దరికీ మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గున మండుతుంది. అటువంటిది ఇద్దర్లో ఎవర్నయినా ఎవరన్నా ఏవన్నా అన్నారంటే ఇంతే సంగతులు అగ్గి మీద గుగ్గిలం అయిపోతారు.

చెల్లి మాటంటే అక్కకు ప్రాణం. అక్కంటే చెల్లికి పంచ ప్రాణాలు. *అయితే ఆ ప్రేమను ఇద్దరూ మనసులోనే దాచుకుంటారు. అదీ విశేషం! (ఇదో రకం ట్రిక్కు!)*

ఫలితంగా, నీరజలో కూతురు పట్ల, భర్త పట్ల ఒక విధమైన ఏహ్యాభావం చోటు చేసుకుంది. తన మాటకి బొత్తిగా విలువ లేకుండా పోయిందన్న ఆవేదన, ఆమెని బాగా కృంగదీసింది. ఇంట్లో వాళ్ళిద్దరితోనూ ముభావంగానే ప్రవర్తిస్తోంది.

భార్య మనస్తత్వం తెలిసిన వాడు కనక, ప్రభాకరరావు, ఆమెని అంతగా పట్టించుకోవడం మానేశాడు. ఏ మాత్రం పట్టించుకున్నా ఆమె మరీ రెచ్చిపోతుందని, అతనికి అనుభవ పూర్వకంగా తెలిసిన నిజం. శిరీష కూడా తండ్రి పద్ధతినే అవలంబించింది.

* * *

రోజులు, కాలగర్భంలో కలిసిపోతున్నాయి. శిరీష బి.కామ్ ఫస్టు క్లాసులో పాసయ్యింది. ఎం.బి.ఎ ఎంట్రన్స్ పరీక్షలో స్టేట్ ఫస్టు ర్యాంకు సంపాదించి ఎం.బి.ఎలో చేరింది.

ప్రభాకరరావు కూతురు, విజయాలపట్ల హర్షం వెలిబుచ్చాడు. అదే సమయంలో ప్రయివేటు క్యాండిడేట్‌గా 'లా' చదివింది శిరీష.

నీరజకి, కూతురి కృషి గురించి ఆనందం కలగలేదు. సరికదా, అంతులేని అసూయ పెరిగింది. ఆమెది అదో తరహా మనస్తత్వం, రాజీ పడే తత్వం ఆమెకి లేకపోవడం, ఆ ఇంటికి ఓ శాపంగా మారింది. అయినా, ప్రభాకరరావు, శిరీష నిబ్బరంగా నెగ్గుకొస్తున్నారు.

* * *

శిరీష ఎం.బి.ఏ చదువుతుండగా ముంబాయి నుంచి ప్రకాశం దంపతులు చుట్టంచూపుగా వచ్చారు.

ప్రభాకరరావు, వాళ్ళని సాదరంగా ఆహ్వానించాడు. నీరజ సంగతి సరేసరి! ఆమె వాళ్ళని వి.ఐ.పిల్లా ట్రీట్ చేస్తోంది. ప్రకాశం అన్నయ్యలో ఎంతో రిచ్‌నెస్ కనిపిస్తోంది. ప్రకాశం భార్య 'లీల' మెళ్ళో అధునాతన పద్ధతిలో తయారు చేయించిన బంగారు గొలుసు మెరుస్తోంది. ఆ గొలుసులో అక్కడక్కడున్న రవ్వలు జిగేల్‌మంటున్నాయి. ఆమె కట్టుకున్న చీర ఖరీదైనదని ఇట్టే తెలిసిపోతోంది. నీరజకి కన్నుకుట్టిందా వైభవం చూసి. అటువంటి ఇంటికి తన కూతురు కోడలుగా వెళ్ళలేకపోయిందే అన్న ఆవేదన లోలోన బాధించింది.

ప్రకాశం, లీల, శిరీషను చూసి ముచ్చట పడ్డారు. ఆమె సంప్రదాయపు కట్టుబాట్లలో ఇమిడి వున్నందుకు, మరీ ఆనందించారు. అధునాతన పంజాబీ డ్రెస్సులో గాకుండా, చీర జాకెట్టులో బాపు బొమ్మలా వుంది. లీల శిరీషని తన పక్కనే కూచోబెట్టుకుని, ఆప్యాయంగా ఆమె తల నిమిరింది.


"నీలో అచ్చ తెలుగుదనం వుట్టి పడుతోందే శిరీషా! నువ్వు మా కోడలివి అయ్యుంటే, మేం ఎంతో ఆనందించి వుండే వాళ్ళమమ్మా!" అంది లీల, తనలోని భావాల్ని అణిచిపెట్టుకోలేక.

శిరీష సమాధానం చెప్పలేదుగాని, నీరజ అందుకుంది.

"అంత అదృష్టం మాకు వుండొద్దూ వదినా! శనీశ్వరుడు నెత్తిమీద కూచుంటే, మంచి ఆలోచనలు మాకు ఎలా వస్తాయి?" భర్తకేసి జీరగా, ఎర్రగా చూస్తూ అంది నీరజ. తనలో రగులుతున్న ఆవేదనని ఆ విధంగా వ్యక్తం చేసింది.

ప్రభాకరరావుకి, భార్య అన్న మాటలు కాస్తంత బాధ కలిగించినా అంతగా పట్టించుకోలేదు. ప్రకాశం దంపతుల సమక్షంలో తననీ, కూతురు శిరీషని, ఏదో తప్పు చేసిన వారిలా నిలబెట్టడమే నీరజ అభిమతమని అతనికి తెలుసు. కూతురు శిరీష కేసి చూశాడు. ఆమె మొహం దించుకుంది. ఆమె కళ్ళల్లో పల్చగా కదులుతున్న కన్నీటిని గమనించాడు. నీరజ నోటికి తాళం వెయ్యాలనుకున్నాడు. నిజానికి, ప్రభాకరరావు ఎంత సౌమ్యుడో, అవసరం వస్తే, అంత కటువుగానూ ప్రవర్తించగలడు.

"నోరుంది కదా అని, నీ ఇష్టం వచ్చినట్లు మాట్లాడకు నీరజా! అసలు శని, మా నెత్తిన కాదు. నీ నెత్తిన నాట్యం చేస్తున్నాడు. అమ్మాయికి ఇష్టం లేని వివాహం ఎలా చేస్తాం? అదేమైనా అఘాయిత్యానికి పూనుకుంటే అప్పుడేం చేస్తావ్? నెత్తి బాదుకుని విలపిస్తావా? చదువుపై దానికి ఆసక్తి వుంది. చదువుకుంటానంది...బాగా చదువుకుంటోంది..." అంటూ ప్రకాశం కేసి తిరిగి "బావగారూ, మీరే చెప్పండి. అమ్మాయి అభీష్టానికి విరుద్ధంగా వివాహం చెయ్యగలమా? చట్ట రీత్యా అది నేరం కూడాను. ఇప్పుడు మా శిరీష ఎం.బి.ఏ



## కీర్తి కాంక్ష

కీర్తిరెడ్డికి తెరమీద నటించే అవకాశాలు తగ్గేసరికి తెరవెనుక నటించే అవకాశాలు ఎక్కువయ్యాయి. ఇపుడు ఏ హీరోతో నటిస్తున్నా చాలా క్లోజ్‌గా మూవ్ అవుతోంది. హద్దుల్లేని ప్రేమ ఒలకబోస్తోంది.

ఒకపక్క అర్జున్‌రాంపాల్‌తో నటించడమే నాకసహ్యం అంటున్న సందర్భంలో మరోపక్క కీర్తిరెడ్డి ఎగిరి గంతేసి "ప్యార్ ఇష్క్" చిత్రంలో గట్టిగా ముద్దు పెట్టుకోవడం చిత్రంగా లేదూ!

*(కీర్తి (రెడ్డి) కాంక్ష అటువంటిది మరి!)*



## తెలివైన నటి

"నన్నెన్నయినా అనండి. కాని శ్రీరామ్‌ని మాత్రం ఒక్క మాటంటే సహించేది లేదు" అంటోంది మాధురీదీక్షిత్.

"శ్రీరామ్(భర్త) యోగ్యుడు. అసలు సినిమా ప్రపంచం గురించి సుతారమూ తెలియని నా కళ్ళతో ఈ ప్రపంచాన్ని చూస్తున్నాడు. అటువంటప్పుడు ఆయన్ని ఆడిపోసుకోవడం అన్యాయం కదూ?" అంటూ విరుచుకుపడుతోంది మాధురి.

(శ్రీరామ్ మాత్రం మాధురి తెలివైన సినిమా నటి అంటూ తెలివిగా చురకలేస్తున్నాడు)

చదువుతూ 'లా' కూడా చదువుతోంది. ఎంతో కష్టబడుతోంది. పట్టుదలతో చదువుతోంది. అటువంటి పరిస్థితుల్లో మనం ఏం చెయ్యగలం చెప్పండి" అన్నాడు ప్రభాకరరావు.

ప్రకాశం సన్నగా నవ్వేడు. చెల్లెలు కేసి చూశాడు. "చెల్లెమ్మా! బావగారు అన్నదాంట్లో అసత్యం లేదు. అమ్మాయి అభీష్టానికి వ్యతిరేకంగా వివాహం చెయ్యలేం కదా! పాత రోజులు కావమ్మా ఇవి. నవీనయుగం. అయినా, తరుణం ఎప్పుడో మించిపోయింది. మా వాడికి వివాహమూ జరిగిపోయింది... ఓ కొడుకూ పుట్టేశాడు. ఇంకా ఆ విషయంలో మీరిద్దరూ ఘర్షణ పడ్డంలో అర్థం లేదమ్మా! శిరీష, ఎం.బి.ఎ, 'లా' ఒకేసారి చదువుతున్నదంటే నిజంగా మెచ్చుకోదగ్గవిషయం. ఇన్ని డిగ్రీలు వుంటే, ఆమెకి మంచి ఉద్యోగమే దొరుకుతుంది. ఇహ, డబ్బంటావా, ఆటోమెటిగ్గా వస్తుంది" అని శిరీష కేసి చూశాడు ప్రకాశం.

"అమ్మా శిరీషా! నీ కృషికి చాలా సంతోషమమ్మా. విష్ యు ఆల్ ద బెస్ట్. నువ్వు మా ఇంటి కోడలివి కాలేదన్న ఆవేదన ఒక పక్క వున్నా, ఒక లక్ష్యంతో సాగుతున్న నీ ప్రయత్నం ఫలించాలని కోరుతున్నానమ్మా!" అన్నాడు ప్రకాశం.

"థేంక్యూ మావయ్యా" అంది శిరీష మందహాసంతో.

శిరీష నవ్వుతూ వుంటే, ముత్యాలు పరిచిన అనుభూతిని పొందింది పక్కనే వున్న లీల. "శిరీషా, నీ లక్ష్యం సాధించి, నువ్వో పెద్ద ఆఫీసరువి కావాలి" అంది లీల.

"మీ వంటి వారి ఆశీస్సులుంటే, తప్పకుండా సాధిస్తాను అత్తయ్యా!" అంది శిరీష.

శిరీష వినయం, లీలని ముగ్ధురాల్ని చేసింది. తన కోడలు ఏనాడూ ఇలా మాట్లాడలేదు. ఆమె మాటల్లో ఎప్పుడూ విసురూ, అహంభావం ధ్వనిస్తూ వుంటాయి. అయితే అనవసరమైన గొడవలు ఎందుకని ఓపిగ్గా భరిస్తూ వస్తున్నారు. తప్పదు మరి! అందుకే శిరీష నమ్రత, ఆమెని అలరించాయి. ఆమె పట్ల ప్రేమాభిమానాలు ఇనుమడించాయి. తన మెళ్ళో వున్న ఒంటిపేరు గొలుసు తీసి శిరీష మెళ్ళో వేసింది లీల.

"ఇదేవిటత్తా?" ఆశ్చర్యంగా అంది శిరీష.

"నీ వినయ సంపద నన్ను ఎంతగానో ఆకట్టుకుందమ్మా శిరీషా! అందుకే ఈ చిన్న బహుమతి" నవ్వింది లీల.

నీరజ మొహం పాలిపోయింది. శిరీషని లీల మెచ్చుకోలుగా బంగారు గొలుసు బహుమతిగా ఇచ్చినందుకు ఆమె హృదయం దహించుకుపోయింది. శిరీష తన స్వంత కూతురే అయినా, ఆమె తన మాటకి విలువివ్వలేదన్న దుగ్ధ, ఆమెలో అటువంటి భావాల్ని ప్రేరేపించింది.

"ఎందుకులే వదినా ఆ బహుమతి. ఆ బహుమతికి శిరీష అనర్హురాలు" అంది మొహం చిట్లించుకుని.

విస్తుపోయింది లీల.

"అదేమిటి వదినా అలా అంటున్నావు? శిరీష ఎందుకు అనర్హురాలు? ఆమె వినయాన్ని, తెలివితేటల్ని నువ్వు గుర్తించడం లేదా? నిజంగా ఆమె నీకూతురైనందుకు నువ్వు గర్వించాలి"

"మీ కోడలై వుంటే శిరీషని మెచ్చుకుని గర్వించేదాన్ని, కాని, అలా జరగలేదు కదా" నీరజ.

ఫకాల్న నవ్వేసింది లీల.

"మంచి దానివే వదినా! ఆ సమస్య ఎప్పుడో పరిష్కారమైపోయింది. ఇంకా దాన్నే పట్టుకుని వేలాడ్డం, తెలివి హీనత. అయినా ఈ అధునాతన యుగంలో పిల్లల అభిప్రాయాలకు, ఆలోచనలకు విలువివ్వడం చాలా అవసరం. అది మన కర్తవ్యం కూడాను. ఇహ మా వాడి పెళ్ళి విషయం, ముగిసిన ఘట్టం. మేం ఎప్పుడో మర్చిపోయాం. నువ్వూ దాన్ని మర్చిపోవాలి వదినా! తప్పదు శిరీష పట్ల నీ దృక్పథాన్ని మార్చుకో" అంటూ లీల మెల్లగా మందలిస్తూ.

"ఔను చెల్లాయ్! వాటి గురించి ఇంక ఆలోచించకు. మన బంధుత్వం మధురాతిమధురంగా సాగుతుంది" అన్నాడు ప్రకాశం.


ప్రభాకరరావు కలిపించుకోకుండా వుండలేక పోయాడు.

"మీ చెల్లాయికి ఆ విషయం నెత్తికెక్కదు బావగారూ! ఆనాటి విషయాన్ని ఇంకా గుర్తుంచుకుని, కార్పణ్యాన్ని పెంచుకుంటోంది. శిరీషని, నన్ను పరోక్షంగా ద్వేషిస్తూనే వుంది..." నిజాన్ని నిష్కర్షగా చెప్పేశాడు ప్రభాకరరావు.

నీరజ మరేం మాట్లాడలేక మొహం చిట్లించుకుంది. అయితే ఏం చెయ్యగలదు? అన్నయ్య, వదినల సమక్షంలో మరింత సీను సృష్టించడం ఇష్టం లేక లేచి వెళ్ళిపోయింది.

శిరీష ముసిముసిగా నవ్వుకుంది.

**(ముగింపు వైవారం)**



## అతి తెలివి

శిల్పా శెట్టి తాజాగా బాబీడియోల్‌ని కాకా పడుతోందని బాలీవుడ్ అంతా గుప్పుమంది.

"అలా చూస్తూ వుండండి, ఏదో ఒక రోజున బాబీ సన్నిని మించిపోతాడన్న" అతిశయోక్తులతో 'బాబీ'ని మైకంలో పడేస్తోందని బాలీవుడ్ భామల కబుర్లు.

"అయితే నేను అమాయకురాల్ని మనసులో వున్నది బయటికి చెప్పడం తప్ప నాకింకేం తెలీదు" అంటోంది శిల్పాశెట్టి.

(అంతకంటే తెలివితేటలు వేరే ఏముంటాయి)

# లక్ష్యం

ముద్దంశెట్టి హనుమంతరావు

**(గత సంచిక తరువాయి)**

ప్రకాశం దంపతులు ముంబాయి వెళ్ళిపోయారు. వాళ్ళు వెళ్ళిపోయిన తర్వాత, నీరజ భర్తని నిలదీసింది.

"ఇప్పుడు మీకు ఆనందంగా వుందాండీ?" విసురుగా అంది.

నివ్వెరబోయాడు ప్రభాకరరావు. భార్య ఏ విషయం గురించి అంటోందో అతనికి అర్థం కాలేదు. "ఏ విషయం గురించి మాట్లాడుతున్నావు నీరజా?"

"అదేనండీ! మా వాళ్ళ ముందు నన్నెంతగా అవమానించారో, ఒక్కసారి గుర్తు తెచ్చుకోండి. ఇప్పటికయినా, మీ కడుపు చల్లబడిందా?" వుడుకుమోత్తనంగా అంది నీరజ.

"అదేం ప్రశ్న నీరజా? నాకు నీ మీద ఎప్పుడూ కోపం లేదే! అమ్మాయి అప్పట్లో మీ అన్నయ్య కొడుకుని వివాహం చేసుకోడానికి నిరాకరించిందన్న కారణంగా దానిపై ద్వేషాన్ని అక్కసుని పెంచుకున్నావు. అంతేనా! అమ్మాయికి వత్తాసు పలుకుతున్నానని, నన్నూ అదేవిధంగా చూశావు. నీ అమాయకత్వానికి నవ్వుకున్నాం మేమిద్దరం. నీలా నేనూ వుక్రోషాన్ని పెంచుకుంటే మన సంసారంలో శాంతి లేకుండా పోయేది. అర్థమయింది కదా! మీ మేనల్లుడికి పెళ్ళి జరగడం, అప్పుడే కొడుకు పుట్టడం జరిగింది. ఇంకా ఎందుకు చెప్పు అమ్మాయి మీద కసి? అమ్మ వాత్సల్యాన్ని దానికి అందించు. దాని లక్ష్యానికి మనం చేయూతనివ్వాలి. మీ అన్నయ్య, వదిన శిరీషని ఎంతగా అభినందించారో కళ్ళారా చూశావు కదా?" అన్నాడు ప్రభాకరరావు.

నీరజ మొహంలో రంగులు మారినయ్. ఆమెలోని ఆవేశం, కార్పణ్యం, మంచు ముక్కలా కరిగిపోయినాయ్. నిశ్చలంగా క్షణం పాటు వుండిపోయింది. భర్త చెప్పింది నిజమేననిపించింది. ప్రకాశం అన్నయ్య చెప్పింది కూడా అదే! వాళ్ళకే లేని కార్పణ్యం, తనలో ఎందుకుండాలి? మానసికంగా కన్న కూతుర్ని, భర్తని దూరం చేసుకుంటోందేమో! ఇది నిశ్చయంగా తన తప్పే! తన తొందరపాటే! పరిస్థితులతో తను రాజీపడాలి...అనుకుంది. చాలా రోజుల తర్వాత, ఆమెలో ఇటువంటి పరిణామం వచ్చింది. భర్తకేసి చూసింది. "మీరు చెప్పింది అక్షరాలా నిజమండీ, అకారణంగా నేను అమ్మాయిని ద్వేషిస్తూ వస్తున్నాను" బాధగా అంది నీరజ.

"అమ్మాయినే కాదు. నన్నూను..."నవ్వుతూ అన్నాడు ప్రభాకరరావు.


"అబ్బ!నన్ను చెప్పనివ్వండీ! మీ ఇరువుర్నీ అనుకోండి అది, నా తొందరపాటు నిర్ణయమేనని, ఇప్పుడు తెలుసుకున్నానండీ!"

"చాలా ఆలస్యంగా కనువిప్పు కలిగిందన్నమాట" వెటకారంగా అన్నాడు ప్రభాకరరావు.

"పోనీ అలాగే అనుకోండి. నన్ను మీరిద్దరూ క్షమించరూ!" మొహం దించుకుని పశ్చాత్తాపంతో అంది నీరజ.

ప్రభాకరరావు భార్యకి దగ్గరగా వచ్చాడు. ఆమె





## మగవాళ్ళు అమాయకులు

"మీరు లక్ష చెప్పండి. నాకు ఆడవాళ్ళకంటే మగవాళ్ళతో స్నేహం చెయ్యడమంటేనే ఇష్టం. ఎందుకంటే మగవాళ్ళు నూటికి నూరుపాళ్ళు అడవారికంటే అమాయకులు.

వారు 'గేమ్' ఆడతారుగాని ఆ గేమ్‌లో స్వార్థం కేవలం ఆ అమ్మాయిని తన సొంతం చేసుకోవాలనే. ఆడవాళ్ళు అలాకాదు. సవాలక్ష అబద్ధాలూ వెనుక మాటుగా వెన్నుపోటు పొడవడం చేస్తారు. అందుకే నేను ఎవరెన్నన్నా సిన్సియర్‌గా మగవారినే నమ్ముతాను!" అంటోంది టబూ.

చుబుకాన్ని పట్టుకుని పైకెత్తాడు. ఆమె కళ్ళల్లో కన్నీరు గూడు కట్టుకుని వుండటాన్ని గమనించాడు. అతనికి జాలి వేసింది. "పిచ్చిదానా ఇందులో క్షమించడానికి ఏం ఉంది? విషయాన్ని నువ్వు అర్థం చేసుకోక, పరిస్థితుల్ని జీర్ణించుకోలేక, అమాయకంగా ప్రవర్తించావు. అంతేగాని, మా మీద కోపమా ఏమిటి? అమ్మాయి ఓ గొప్పింటి కోడలు కాలేకపోయిందన్న బాధ నీలో చోటు చేసుకుంది గాని, నిజానికి దాని ఉజ్వల భవిష్యత్తుని కాంక్షించే దానివే కదా! దాంతోనే ఆ మాట అనేయ్‌కూడదూ క్షమించమని అడగడంకాదు తొందరపడ్డాను మరేం అనుకోకు అని చెబితే చాలు అమ్మాయి ఎంతో ఆనందిస్తుంది" అంటూ సలహా ఇచ్చాడు ప్రభాకరరావు.

సరిగ్గా అప్పుడే శిరీష లోపలికి వచ్చింది. "రామ్మా! శిరీషా! నీ మాటే అనుకుంటున్నాం!" అన్నాడు ప్రభాకరరావు.

"ఏమిటి నాన్నా?" అంది ఏమీ అర్థంగాక

"అకారణంగా నీ మీద ద్వేషాన్ని పెంచుకున్నానంటోందోయ్ మీ అమ్మ. ఇప్పుడు నిజం తెలుసుకుని పశ్చాత్తాప పడుతోంది."

శిరీష సంతోషంగా తల్లికేసి చూసింది.

నీరజ, కూతుర్ని దగ్గరకు తీసుకుని, తల నిమిరింది, ఆప్యాయంగా.

"ఔనమ్మా శిరీషా! సమస్య ఎప్పుడో ముగిసినా, నేను మాత్రం ద్వేషాన్ని వదల్లేదు. అది నా తప్పేనమ్మా! మరేం అనుకోకే!" అంది.

నిండుగా నవ్వింది శిరీష.

"మంచిదానివేనమ్మా! ఈ విషయంలో నేను ఏనాడూ ఏమీ అనుకోలేదు. నువ్వయినా నా శ్రేయస్సుని కాంక్షించే చెప్పావు కదా! కాకపోతే నాకున్న అభిప్రాయాలు నావి. వాటిని సమాధి చేసుకోలేక పోయాను" అంది శిరీష.

నీరజ, కూతుర్ని మరింత గాఢంగా హత్తుకుంది.

ప్రభాకరరావు మెల్లగా నవ్వుకున్నాడు.

* * *

శిరీష ఎం.బి.ఎ, లా రెండు పరీక్షల్లోనూ మంచి ర్యాంకుల్లో పాసయింది. ఇప్పుడామెకి మూడు డిగ్రీలున్నాయి.

ఒక ప్రైవేట్ కంపెనీకి పర్సనల్ ఆఫీసరు కావాలన్న ప్రకటన పేపర్లో చూసింది శిరీష. ఆ పోస్టుకి అవసరమయ్యే అర్హతలు తనకి వున్నట్లు గమనించింది. తండ్రికి చూపించింది.

"అమ్మా శిరీషా! అర్హతలుంటే, అవకాశాలు వాటంతట అవే వస్తాయంటారు. నీ విషయంలో అదే జరుగబోతుంది. వెంటనే దరఖాస్తు పెట్టు" అన్నాడు ప్రభాకరరావు.

"ఈ రోజు దరఖాస్తు పెడతా నాన్నా!"

"శుభం తల్లీ! సర్టిఫికేట్లు జెరాక్సు కాపీలు తీయించాలేమో, నాకివ్వు"

"అవన్నీ నేను చూసుకుంటాన్లెండి నాన్నా! మీకెందుకాశ్రమ. ఇంట్లో వుండి నేను మాత్రం చేసేదేముంది?"

"సరే! నీ ఇష్టమమ్మా...!"

శిరీష అక్కణ్ణించి వెళ్ళిపోయింది. ఆ రోజు అప్లికేషన్ పంపించేసింది శిరీష.

* * *

ఇంటర్వ్యూకి ఫలానా తేదీన రమ్మని శిరీషకి వుత్తరం వచ్చింది. ఆ తేదీన రమ్మన్న సమయానికి వెళ్ళింది శిరీష. ఆమెగాకుండా మరో ఐదుగురు ఇంటర్వ్యూకి వచ్చారు. ఆ ఐదుగురూ పురుషులే. లిస్టులో మొట్టమొదటి పేరు శిరీషదే. అందుకే, ఆమెను ముందుగా ఇంటర్వ్యూకి పిల్చారు. శిరీష కంగారు పడకుండా ధైర్యంగా వెళ్ళింది లోపలికి.

ఇంటర్వ్యూ బోర్డులో ముగ్గురున్నారు. ఆ ముగ్గురికీ అభివాదం చేసింది శిరీష.

"కూర్చోండి. మీ సర్టిఫికేట్లు ఇలా ఇవ్వండి" అన్నాడు ఒక సభ్యుడు.

శిరీష, సర్టిఫికేట్లున్న ఫైలుని ఆయనకి అందించింది.


ఆ ముగ్గురూ సర్టిఫికేట్లను పరిశీలించారు. తర్వాత ఓ అరడజను ప్రశ్నలు వేశారు. నేర్పుగా, హుషారుగా సమాధానాలు చెప్పింది శిరీష.

మధ్యన కూచున్న బోర్డు సభ్యుడు సర్టిఫికేట్లున్న ఫైలును శిరీషకి తిరిగి ఇచ్చేశాడు. "ఇహ మీరు వెళ్ళొచ్చమ్మా! రిజల్టు రేపు వుదయం పది గంటలకు నోటీసు బోర్డుమీద వుంటుంది. వచ్చి చూసుకోవచ్చు." అన్నాడు.

శిరీష వారికి "ధన్యవాదాలు సర్" అంటూ నమస్కరించి బయటకి నిష్క్రమించింది. ఇంక అక్కడే వుండకుండా, నేరుగా ఇంటి ముఖం పట్టింది.

మిగిలిన ఐదుగురు అభ్యర్థులూ నివ్వెరపోయారు. తలో విధంగా ఆమె గురించి అన్నారు. "రికమేండేషన్ వున్న కేండిడేట్‌లా వుందామె. అందుకే, అంత నిర్లక్ష్యంగా వెళ్ళిపోయింది." అని ఒక అభ్యర్థి అంటే "అది అయ్యుండదు. ఆమె మొహం చూస్తే అనిపించడం లేదూ, సరిగ్గా సమాధానాలు చెప్పలేకపోయిందని, అందుకే ఇక్కడ ఉండలేక పాలిపోయిన మొహంతో నిష్క్రమించింది" అని విమర్శించాడు మరో అభ్యర్థి.

"నా ఉద్దేశంలో ఈ రెండూ కరెక్టు



## అల్లరి పిల్ల

"నేను 'అల్లరిపిల్ల'నా! చిన్నప్పట్నించి ఇంట్లోనూ బయటా అల్లరి చేస్తుండేదాన్ని. అయితే అదే అల్లరి ఇండస్ట్రీకి వచ్చిన తరువాత కంటిన్యూ అయింది. ఎవరిష్టం వచ్చినట్లు వాళ్ళు పుకార్లు పుట్టించడం మొదలు పెట్టారు. అయ్‌కాంట్ హెల్ప్!" అంటోంది రాణి.

(ఇంకెందుకూ ఆలోచించడం... అల్లరే బెటరు)

అయ్యుండదు. ఇంకెందుకు వుండటమని వెళ్ళిపోయి వుంటుంది...'' అన్నాడు మరో అభ్యర్థి.

"అదే అయ్యుంటుందండీ! మనం అనవసరంగా ఆమెని విమర్శిస్తున్నామేమో!'' అన్నాడు మరో వ్యక్తి.

మరో అభ్యర్థి మాత్రం ఏమీ అనకుండా వూరుకున్నాడు. ఇంతలో రెండో అభ్యర్థిని లోపలికి పిల్చారు.

ఆ రోజు ఇంటర్వ్యూ పూర్తయ్యింది. అభ్యర్థుల్లో ప్రతి ఒక్కరూ ఎవరి మటుగా వారే తమకి అవకాశం వస్తుందన్న నిబ్బరంతో వున్నారు.

⁕ ⁕ ⁕

మర్నాడు పది గంటలకి నోటీసు బోర్డు మీద ఫలితాలు అంటించారు. అందులో ఒకే ఒక్క పేరుంది. ఎన్నుకోబడిన అభ్యర్థిగా! ఆమె శిరీష! ఫలితాలు ప్రకటించిన పేపర్లోనే దిగువ నోటు రాసి వుంది- అపాయింట్‌మెంటు ఆర్డరు త్వరలోనే పంపబడుతుందని.

శిరీష వుప్పొంగిపోయింది, ఆమె మొహంలో కొత్తకాంతి ద్యోతకమయ్యింది. మిగిలిన అభ్యర్థులు నిరుత్సాహంతో నీరుగారిపోయారు. ఆమె అర్హతలు తెలుసుకోవాలనిపించింది వారికి.

"కంగ్రాచ్యులేషన్స్ మేడమ్'' అన్నారొక్కక్కరూ.

"థ్యేంక్సండీ'' చిరునవ్వుతో సమాధానమిచ్చింది శిరీష.

"మీరు చాలా అదృష్టవంతులండీ!'' అన్నాడొకాయన.

"మీ నాన్నగారు ఇదే డిపార్ట్‌మెంట్‌లో పని చేస్తున్నారా మేడమ్?'' మరొకాయన ప్రశ్న.

శిరిష విసుగ్గా మొహం పెట్టింది.

"లేదండీ! ఈ డిపార్టుమెంట్‌కీ, మా నాన్న గారికీ సంబంధం లేదండీ! మా నాన్నగారు పోర్టులో పని చేస్తున్నారు''

"పెద్దవారి రికమండేషన్ వుందనుకుంటా...'' మరొకాయన ప్రశ్న.

"లేదండీ! అనవసరంగా మీరు అపోహపడుతున్నారు...కేవలం మెరిట్‌పై సెలక్టయ్యాను...''విసుగ్గా అంది.

"ఇంతకీ మీ క్వాలిఫికేషన్స్ ఏమిటండీ?'' నెమ్మదిగా అడిగాడు మరొక వ్యక్తి.

"బి.కామ్., ఎం.బి.ఎ, బి.ఎల్..'' ముక్తసరిగా సమాధానమిచ్చింది శిరీష.

ఆ ఐదుగురూ ఆశ్చర్యపోయారు. వాళ్ళయిదుగురిలో మూడు డిగ్రీలున్న వాళ్ళొక్కరూ లేరు. పోస్టు గ్రాడ్యుయేట్‌లున్నా, ఎం.బి.ఏ. డిగ్రీ వున్న వాళ్ళు ఇద్దరే వున్నారు. అయితే వారికి 'లా' డిగ్రీ లేదు.

శిరీష ఆ పోస్టుకి ఎన్నిక కావడం, కేవలం ఆమెకున్న డిగ్రీలు వల్లనేనని, మరే ఇతర కారణాల వల్ల కాదని, వాళ్ళు అర్థం చేసుకున్నారు. వాళ్ళ నోటికి తాళం పడింది. మెల్లగా జారుకున్నారు.

శిరీష వుత్సాహంగా ఇంటి ముఖం పట్టింది.

⁕ ⁕ ⁕

శిరీష ఆ కంపెనీలో పర్సనల్ ఆఫీసర్‌గా చేరింది. ఆమె అదృష్టానికి , అందరూ అభినందనలు తెలిపారు. ఆఫీసులో అసూయ జెందిన వాళ్ళూ లేకపోలేదు. అంత చిన్న వయసులో ఆఫీసరు పదవిని అలంకరించినందుకు. అయితే ఆమె కృషిలో పట్టుదల, లక్ష్యం వుండటమే ఆమె విజయ సాధనకు ముఖ్య హేతువులని, చాలా మందికి తెలీదు మరి!

ఉద్యోగంలో చేరిన కొద్ది రోజులకే, శిరీష కార్మికుల అభిమానాన్ని అధికారుల అభినందనల్ని అందుకుంది. ఆమెలోని చురుకుదనం, ఎదుటి వ్యక్తుల పట్ల గల మానవతా భావం ఆమెని ఒక ప్రత్యేక వ్యక్తిగా నిలబెట్టింది. తాను ఒక అధికారినన్న అహంభావం, ఆమెలో ఏ కోశానా కనిపించదు. ఆమెకి అధికారులు అప్పజెప్పిన ఎటువంటి క్లిష్టమైన పనైనా, సునాయాసంగా నెరవేర్చగల శక్తి సామర్థ్యాలు ఆమెలోని ప్రత్యేకతలు. కంపెనీ జనరల్ మేనేజరు రవీంద్రభద్రా ఆమెని ఎంతో వాత్సల్యంతో చూసేవాడు.

శిరీషని తీసుకెళ్ళడానికి రోజూ ఉదయం కారు వచ్చేది. మధ్యాహ్నం భోజనం హాట్ బాక్సులో తీసుకుని వెళ్ళేది. లంచ్ టైములో ఇంటికి వస్తే ఆలస్యం అవుతుందని, భోజనం చేశాక తన రూంలోనే రిలాక్స్ అయ్యేది. ఉద్యోగ నిర్వహణలోనే సర్వదా నిమగ్నురాలు కావడం, ఆమెకి ఓ విధమైన తృప్తినిస్తూ వుండేది.

⁕ ⁕ ⁕

ఆ రోజు ఉదయం తొమ్మిదింటికే ఆఫీసుకి వచ్చింది శిరీష. పెండింగ్ ఫైల్సు ఏవీ టేబుల్ మీద లేకపోవడంతో, తనతో పాటు తెచ్చుకున్న వెల్‌ఫేర్ సబ్జెక్టుకి సంబంధించిన పుస్తకాన్ని తీసి చదువుతోంది.

అటెండరొచ్చి నమస్కారం చేశాడు.

"మేడమ్, తమర్ని జి.ఎంగారు రమ్మంటున్నారండీ...'' అన్నాడు.

"సరే! వస్తున్నాను పద.'' అంటూ చదువుతున్న పుస్తకాన్ని మూసేసి బయల్దేరింది.


జి.ఎమ్ రూమ్‌లోకి వెళ్ళబోతూ "మే ఐ కమిన్ సర్'' అంది శిరీష.

"యస్. కమిన్ మిస్ శిరీష..''అన్నాడు జి.ఎమ్. అతను ఆమెను మిస్ శిరీష అనే సంబోధిస్తాడు.

శిరీష లోపలికి నడిచి "గుడ్ మార్నింగ్ సర్...'' అంది.

"గుడ్ మార్నింగ్...ప్లీజ్ బీ సీటెడ్...''అన్నాడు జి.ఎమ్.

శిరీష అతనికి అభిముఖంగా కూర్చుంది. "మిస్ శిరీషా ఈయన మిష్టర్ విహారి. మీ రాష్ట్రానికి చెందిన వ్యక్తే. ఐఐటి ప్రొడక్టు, ఈ చిన్న వయసులోనే ఎ.జి.ఎమ్ పదవిని చేపట్టి ఇక్కడికి బదిలీపై వచ్చారు'' అంటూ ఇంగ్లీషులోనే చెబుతూ "మీట్ మిస్టర్ విహారీ...ఎ.జి.ఎమ్...మిస్టర్ విహారీ, షి ఈజ్ మిస్ శిరీష, పర్సనల్ ఆఫీసర్...'' అంటూ



వాళ్ళిద్దరికీ పరస్పరం పరిచయం చేశాడు జి.ఎమ్ చద్దా.

"నైస్ టు మీట్ యూ..."అంటూ శిరీషకి షేక్‌హ్యాండిచ్చాడు విహారి.

"నైస్ టు మీట్ యూ..."అంది శిరీష సన్నగా నవ్వుతూ.

శిరీష చిర్నవ్వు విహారికి గిలిగింతలు పెట్టినట్టయ్యింది. అయినా, సూటిగా ఆమె మొహంలోకి చూళ్ళేకపోయాడు మొహం దించుకున్నాడు.

విహారి సన్నగా, పొడుగ్గా హుందాగా వున్నాడు. ఫేంటు, టీషర్టులో ఆకర్షణీయంగా కనిపిస్తున్నాడు. గుండ్రని మొహం రోల్డుగోల్డు ప్రేమ్‌కు కళ్ళద్దాలు-ఎంతో స్మార్ట్‌గా వున్నాడు. మనసులో ఏదో ఒక ఆకర్షణ పట్టి లాగినట్టయింది శిరీషకి. ఇంక అక్కడ వుండలేకపోయింది. లేచి నిల్చుని "లెట్‌మీ టేక్ లీవ్ సర్"జి.ఎమ్‌కి, ఎ.జి.ఎమ్‌కి చెబుతున్నట్టుగా అంటూ నిష్క్రమించింది శిరీష.

"మిష్టర్ విహారీ, ఈమెలాంటి వాళ్ళు మన కంపెనీకి అలంకారం కాదు. అవసరం. చాలా సిన్సియర్...చురుకైనది.." మిష్టర్ ఛద్దా శిరీషని ప్రశంసించాడు.

"గమనించాను సర్...షీ ఈజ్ స్మార్ట్..మరి నేనొస్తాను సార్..."అంటూ లేచాడు విహారి.

"ఓ కే" అన్నాడు మిష్టర్ ఛద్దా.

విహారి వెళ్ళిపోయాడు. తన ఛాంబర్‌కి.

✢ ✢ ✢

విహారి, ఢిల్లీ నుంచి బదిలీపై వచ్చాడు. శిరీషని చూసిన దగ్గర్నుంచి అతనిలో ఒక విధమైన అభిమానం ఏర్పడింది. పదే పదే ఆమెను చూడాలన్న ఆకాంక్ష పెరిగిందతనిలో.

నిజానికి శిరీష పరిస్థితీ అట్లాంటిదే. తరుచూ వాళ్ళిద్దరూ కలిసి ఏవో సమస్యలు, కేసులు చర్చించుకుంటూ వుండేవారు. క్రమంగా వారిద్దరిలో ప్రేమ బీజాలు మొలకెత్తినాయ్. పరస్పరం అనురాగాన్ని పెంచుకున్నారు. ఒకర్ని విడిచి, ఒకరు వుండలేని పరిస్థితి ఏర్పడింది.

ఇప్పుడు శిరీష లంచ్ ఆఫీసులో చెయ్యడం లేదు. విహారి కారులోనే ఇంటికెళ్ళి, భోం చేసి అతని కారులోనే తిరిగి వస్తోంది. ఇలా వాళ్ళు తిరగడం చాలా మంది గుసగుసలాడుకోవడానికి అవకాశాన్నిచ్చింది.

శిరీషకి తెలుసు-తమ సాన్నిహిత్యం ఇలా ఎన్నాళ్ళో సాగదని. తామిద్దరూ ఒకటైపోవాలని. అదే అభిప్రాయాన్ని ఓ రోజు విహారి ముందు పెట్టింది.

విహారి, శిరీషకేసి సూటిగా చూశాడు. ఆమె అభిప్రాయాన్ని అవగతం చేసుకున్నాడు. అయినా, అర్థం చేసుకోనట్టే నటించాడు.

"నిజమే శిరీషా! మనల్ని విమర్శించే అవకాశాన్ని ఎందుకివ్వాలి? ఇవ్వకూడదు. అందుకు ఏం చేద్దామంటావు?" అన్నాడు అమాయకత్వాన్ని నటిస్తూ.

"తెలియనట్టు అడుగుతున్నావేంటి విహారీ?"

"ఔను. నాకు తెలీదనుకో! నువ్వే చెప్పు" నవ్వుతూ అన్నాడు విహారి.

నిండుగా నవ్వింది శిరీష.

"చిలిపి! తెలీకపోవడం కాదు. నా చేత చెప్పించాలని...అంతేకదా?"

"ఔను శిరీషా! మనం అటువంటి అవకాశాన్ని ఎవ్వరికీ ఇవ్వకూడదు. వచ్చే ఆదివారమే, మా అమ్మా నాన్నా, మీ ఇంటికి వస్తున్నారని, మీ వాళ్ళతో చెప్పు. వాళ్ళతో పాటు నేనూ వస్తాను. మీవాళ్ళు నన్ను చూళ్ళేదు కదా! మన వివాహం గురించి లాంఛనప్రాయంగా మాట్లాడి నిర్ణయించేస్తారు. సరేనా?" అన్నాడు విహారి.

ఒక్కసారి, సిగ్గుతో తల వంచేసుకుంది శిరీష. ఆమె బుగ్గలు, గులాబీ మొగ్గలే అయినాయ్. సరిగ్గా అప్పుడే శిరీష ఇంటి ముందు కారాగింది. "మీ ఇంటికొచ్చేశాం" అన్నాడు విహారి.

శిరీష కారు దిగింది.

"వస్తా విహారీ..."అని చెబుతూ ఇంట్లోకి వెళ్ళిపోయింది శిరీష.

విహారి సన్నగా నవ్వుతూ కారుని ముందుకు పోనిచ్చాడు. అతని మస్తిష్కంనిండా శిరీష గురించిన ఆలోచనలే!

✢ ✢ ✢

విహారి, శిరీషల వివాహం వైభవోపేతంగా జరిగింది. 'మేడ్‌ఫర్ ఈచ్ అదర్'లా వున్న ఆ నూతన జంటను చూసి అందరూ మెచ్చుకున్నారు. ఆ వివాహానికి జనరల్ మేనేజర్ ఛద్దాతో పాటు, చాలా మంది పుర ప్రముఖులొచ్చి వాళ్ళను ఆశీర్వదించారు. అలా వచ్చిన వారిలో ముంబాయి నుంచి వచ్చిన ప్రకాశం దంపతులు, వాళ్ళబ్బాయి, కోడలు కూడా వున్నారు.

ప్రకాశం దంపతులు, శిరీష విహారీలను మనసారా దీవించడమే గాకుండా వాళ్ళిద్దరికీ చెరో బంగారు వుంగరం బహుమతిగా అందజేశారు.

ప్రకాశం మరింతగా మురిసిపోయాడు. శిరీషలాంటి అమ్మాయికి తగిన వరుడే లభించాడన్న ఆనందం అతనిలో నిండిపోయింది.

"అమ్మా శిరీషా! నీకు తగిన వరుడే దొరికాడమ్మా! అది నీ పూర్వ జన్మ సుకృతమే అంటాను. అంతేకాదు- నీ తెలివితేటలు, నీలోని పట్టుదల, కార్యదీక్ష, అన్నింటినీ మించిన నీ లక్ష్యం నిన్ను ఈ రోజు ఈ స్థాయిలో నిలబెట్టాయమ్మా. మనిషి ప్రయత్నిస్తే సాధించలేనిది ఏదీ వుండదని నిరూపించావు. 'హేట్సాఫ్ టు యూ' మనస్ఫూర్తిగా ప్రశంసిస్తూ అన్నాడు ప్రకాశం.

భర్తకంటే మరో మెట్టు పైస్థాయిలోనే సంతోషించింది, లీల.

"శిరీషా, మీ జంటని చూస్తుంటే, మా అందరికీ అసూయ పుడుతోందే. మీరిద్దరూ ముంబాయి వచ్చి మా ఆతిథ్యాన్ని స్వీకరించండి. బాబూ విహారీ, నీకూ ప్రత్యేకంగా చెబుతున్నాను" అంది లీల.

"థ్యాంక్స్ ఆంటీ.."అన్నాడు విహారి సన్నని మందహాసంతో.

"తప్పకుండా వస్తాం అత్తా..."కిలకిలా నవ్వుతూ అంది శిరీషా.

నీరజ, ప్రభాకరరావు నిండుగా నవ్వుకున్నారు. ఒక్కగాని ఒక్క అమ్మాయి అయితేనేం- తల్లిదండ్రులకు పేరు తెస్తోంది...మనసులో అనుకున్నాడు ప్రభాకరరావు.

**(అయిపోయింది)**

